నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
28 మంగళవారం, మే 2024 పేజీలు: 08

### మైనింగ్ అనుమతులు లేకుండా
# అక్రమ తవ్వకాలు



ఖాజీపేట మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలంలోని పలు ప్రాంతాలలో మైనింగ్ చేసేందుకు అనుమతి లేకపోయినా కొంతమంది పెద్దలు అక్రమంగా చెరువుల నుంచి మట్టిని నాగసానిపల్లె కొండ ప్రాంతం నుంచి గ్రావెల్ తవ్వకాలు జరుపుతూ యదేచ్ఛగా తరలిస్తున్నారు. రోజుల తరబడి గ్రావెల్, మట్టిని అక్రమంగా తవ్వి తరలించేందుకు కొంతమంది అధికారులు యదేచ్ఛగా సహకారం అందించడంతో పాటు

7 లో



# ఇక 8 రోజులే...





● దేవాలయాల్లో అభ్యర్థులు పూజలు ● అభ్యర్థులకు కౌటింగ్ టెన్షన్ ● ఏజెంట్ల నియమాకానికి కసరత్తు

రాయచోటి, మేజర్‌న్యూస్ : పోలింగ్ జరిగి రెండు వారాలైంది. ఎన్నికల అనంతరం పోటీ చేసిన అభ్యర్థుల కోరిక ఒకటే. దేవుడా నన్ను గెలిపించు.. ఎన్నికల ఫలితాల్లో గట్టెక్కించు.. అంటూ ఎవరికి నచ్చిన దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. ఎన్నికల్లో అలసి సొలసిన అభ్యర్థుల అనుచరులు విశ్రాంతి, విరామం తీసుకొవడానికి పలు శీతల ప్రదేశాలకు వెళ్లి వచ్చారు. కొందరు తమ కుటుంబ సభ్యులతోనూ, మరికొందరు ఎన్నికల్లో తమతో కలిసి రాత్రి పగలు పనిచేసిన సన్నిహితులతో విహార యాత్రలకు వెళ్లారు. మరో 8 రోజుల్లో లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఇంత వరకు రిలాక్స్ ఉన్న అభ్యర్థులు, నాయకులు ప్రస్తుతం మళ్లీ ఎన్నికల మూడులోకి వస్తున్నారు. ప్రస్తుతం అందరిని కౌంటింగ్ టెన్షన్ పట్టి పీడిస్తున్నది. పోలింగ్ అనంతరం కొన్ని ఘర్షణలు కూడా జరిగాయి.

**ఒక పక్క దైవ దర్శనాలు... మరోపక్క ఆత్మీయ పలకరింపులు...**

సార్వత్రిక ఎన్నికలు ముగిసిన అనంతరం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బెంగళూరులో ప్రసిద్ధిగాంచిన శ్రీ కాళి దుర్గ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. గాలివీడు మండలం గుండ్లచెరువు గ్రామ పంచాయతీలోని దుర్గమ్మ తల్లి బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అదే విధంగా పూలికుంట గ్రామం బొరెడ్డిగారిపల్లెలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి తిరుణాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. మరో పక్క గాలివీడు మండల టిడిపి నాయకులతో ఆత్మీయ పలకరింపులు. మరో పక్క లక్కిరెడ్డిపల్లె మండలం కస్తూరిరాజుగారి పల్లెకు చెందిన కాంట్రాక్టర్ పాపయ్య కుమారుడు సుధీర్ ప్రమాదంలో ఆనారోగ్యం పాలు కావడంతో రాముడు వెళ్లి పరామర్శించి నేనున్నా అన్న ధైర్యం నింపారు. అదే విధంగా చిన్నమండెం మండలం దేవగుడిపల్లె వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన నరసింహులు మృత దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు బరోసా ఇచ్చారు.

**ప్రజలను చల్లగా చూడు స్వామీ..**

సంబేపల్లె మండలం గుట్టపల్లెలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరాంజనేయ ప్రజలను చల్లంగా చూడవయా అంటూ పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చిదంబర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పూజారులు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి చేత పూజలు గావింప చేసి, దుస్సాలువతో సత్కరించి, ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. వర్షాలు బాగా కురిసి ప్రజలు సుఖ సంతోషాలతో 4లో

# కౌంటింగ్ ప్రక్రియపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలి

### పొరపాట్లకు తావులేకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగాలి

### మాక్ కౌంటింగ్ శిక్షణా కార్యక్రమంలో సిబ్బందికి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ యం.అభిషిక్త్ కిషోర్ ఆదేశం

రాయచోటి, రాయచోటి, మేజర్‌న్యూస్: కౌంటింగ్ ప్రక్రియలో ఆయా అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలి. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఓట్ల లెక్కింపు విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ యం.అభిషిక్త్ కిషోర్ రిటర్నింగ్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాలులో ఆర్వోలు, ఏఆర్వోలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్‌లకు ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్ యొక్క ఎన్నికల ఓట్ల లెక్కింపుపై హాండ్స్ ఆన్ ట్రైనింగ్ (మాక్ కౌంటింగ్ శిక్షణ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో అత్యంత ముఖ్యమైన కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకమైన రీతిలో ప్రశాంతవాతారణంలో నిర్వహించాలన్నారు. రాయచోటి లోని సాయి ఇంజనీరింగ్ కాలేజీలో జూన్, 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపునకు రాజంపేట 4లో



### మామిడి పండ్లపై
# కెమి..'కిల్స్'

ఎక్కువ కాలం నిలువ ఉంచేందుకు పండ్లపై కాల్షియం కార్బైడ్...ఇథిలిన్
నిలువ ఉంచి పొడర్ చల్లుతున్న వ్యాపారులు
ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం...
క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువే...



4 లో

వీరబల్లె మేజర్‌న్యూస్: ఎండాకాలం రాగానే ముందుగా అందరికీ గుర్తొచ్చేవి మామిడిపండ్లే. ఎంత ఎండలో అయినా ఊరట నిచ్చే విషయం ఏదైనా ఉంది అంటే... అది మామిడి పండ్లే. ఎందుకంటే మనకు సమ్మర్లో తప్ప ఏ సీజన్లోనూ దొరకవు. అందుకే ఈ సీజన్లో మామిడి పండ్లు

## స్టాఫ్ నర్స్‌కు ఆత్మీయ అభినందన సభ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్‌నర్స్‌గా పని చేస్తూ హెడ్‌నర్స్‌గా రిమ్స్ కడపకు ప్రమోషన్ పై వెళ్లిన యస్. విజయమ్మని వైద్యాధికారి డా.హనీఫ్ బాబా మరియు ఏ పి యన్ జి జి ఓ అధ్యక్షుడు రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. 32 సంవత్సరాలు గా ప్రొద్దటూరు కామనూరు లో స్టాఫ్ నర్స్ గా విజయమ్మ చేసిన సేవలను ఈ ఆత్మీయ అభినందన సభలో కొని యాడారు. ఇందులో వైద్యాధికారులు డా శివ ప్రసాద్ రెడ్డి డా శ్రీనివాస్ యన్‌జీఓ సెక్రటరీ రామసుబ్బయ్య మైదుకూరు ప్రెసిడెంట్ చంద్రమౌళి హెల్త్ ఎడ్యుకేటర్స్ వెంకటేశ్వర్లు శోభా రాణి సీహెచ్‌ఓ కృష్ణమ్మ సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీను సూపర్ వైజర్స్ బిఏ వరప్రసాద్ చంద్రకళ యన్‌జీఓ నాయకులు సుజాత మధుసూదన్ ప్రభంజన్‌రెడ్డి శివ జయరాజు ఫార్మసిస్ట్ శ్రీధర్ అప్తా ల్మిక్ ఆఫీసర్ తేజ హెల్త్ అసిస్టెంట్ సుబ్బయ్య లక్ష్మి నారాయణ, చంద్ర శ్రీను సీహెచ్‌ఓలు ఏయన్‌యంలు ఆసుపత్రి సిబ్బంది ప్రసాద్ సుబ్బమ్మ లక్ష్మణ స్వామి సరోజ, విశ్రాంత ఉద్యోగులు రాఘవ లక్ష్మినారాయణ రవి పాల్గొన్నారు.

## విద్యార్థులకు కథ వ్రాయడం, చెప్పడం, పద్యపఠన పోటీలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ పౌరగ్రంథాలయ శాఖ ఆదేశాలమేరకు ప్రొద్దుటూరు బాల బాలి కలగ్రంథాలయ, ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూలు నందు సోమవారం నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరంలో 28 మంది విద్యార్థులు పాల్గొన్నారు . ప్రముఖ రచయిత కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డి.కె.చదువుల బాబు విచ్చేసి విద్యారులకు కథలు వ్రాయండి , చెప్పడం, పద్యపఠనం పోటీలు నిర్వహించారు. ఈపోటీ లకున్యాయనిర్ణేతగా ఆయన వ్యవహరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసక్తితో పోటీల లో పాల్గొని తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులకు చదువుల బాబు అభినందించారు. వేసవి విజ్ఞాన కేంద్రం విద్యార్థులకు కథలతో పద్యాలతో విజ్ఞానం వినోదం అందిస్తూ ఆటలు, పాటలు జిరాఫీ చెస్ మొదలగు సృజనా త్మకత అంశాలతో విద్యార్థులు విరామసమయాన్ని సద్వినియోగం చేసుకొనేం దుకు అవకాశంవుందన్నారు. రిటైర్డ్ వైమానికదళ ఎ ఇవెంకట కొండయ్య, విద్యార్థులకు ఇంగ్లీఫ్ గ్రామర్ గురించి వివరణ ఇచ్చాడు. కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్ అద్యాపకులు, నిర్మల జ్యోతి, చెంద్రాయుడు హై స్కూలు సిబ్బంది రెహమాన్ ఖాన్,సారమ్మలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు. పోలీసులు కథనం మేరకు... అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని బెంగళూరు రోడ్డు అయ్యవారిపల్లి క్రాస్ వద్ద ఆదివారం రాత్రి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న బి. కొత్తకోట చెందిన శ్రీరాములు (50)ను ఎదురుగా వీరాంజనేయులు ద్విచక్ర వాహనం లో వచ్చి ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో శ్రీరాములు (దాస్) అక్కడికక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు.

## పులివెందులలో ట్రాఫిక్ సమస్య తీరేదెన్నడు?

### అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్

### మాటలకే పరిమితమైన నిబంధనలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందులలో ట్రాఫిక్ కష్టాలు అమ్మో అనిపించేలా ఉన్నాయి, అడ్డగోలుగా వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయడంతో సమస్య మరింత జటిలమైనది. ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు మే 27వ తేదీ నుంచి పూలంగళ్ళ సర్కిల్ నుండి వైయస్సార్ సర్కిల్ పాత బస్టాండ్ వరకు వన్ వే చేస్తామని ఈనెల 23వ తేదీన ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి మున్సిపల్ కమిషనర్ జి.రమణారెడ్డి పత్రికాముఖంగా తెలియజేసిన విషయం పాఠకులకు విధితమే. కానీ ఇది మాటలకే పరిమితమైంది తప్ప ఆచరణలో పెట్టలేదని విమర్శలు ఉన్నాయి. పట్టణంలో ఇటువంటి సాహసోపేత నిర్ణయాలు అమలుపరచడం ఎంత మాత్రం సాధ్యం కాదని అధికారులు మరోసారి నిరూపించారు. అధికారులు తెలియపరిచిన విధంగా 27వ తేదీ అనగా సోమవారం నుండి పూలంగళ్ళ సర్కిల్ నుండి వెళ్లే వాహనాలకు మాత్రమే అనుమతి వైయస్సార్ సర్కిల్ నుండి వచ్చే వాహనాలకు మాత్రం నో ఎంట్రీ అన్న సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. ట్రాఫిక్ పోలీసులు ప్రతి సర్కిల్ లో ఉన్న నిబంధనలు కూడా అమలు చేయలేదు. ఎప్పటిలానే యధావిధిగా వచ్చే వాహనాలు వస్తూ, పోయే వాహనాలు పోతూనే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వాహనదారులకు అవగాహన కల్పించి ట్రాఫిక్ ను నియంత్రిచాల్సిన అవసరం ఎంతైనా ఉందని

## కుక్కల దాడిలో గొర్రెలు మృతి



పెద్దమండ్యం, మేజర్ న్యూస్ : పెద్దమండ్యం మండలంలోని సి గొల్లపల్లి పంచాయతీ రెక్కలకొండపల్లిలో ఆదివారం రాత్రి గొర్రెల మందలో కుక్కలు జోరబడి 12 గొర్రెలు మృతి చెందినట్లు రైతు పూల పాపయ్య తెలిపారు. వాటి విలువ సుమారుగా ఒక లక్ష రూపాయలు ఉన్నట్లు రైతు వాపోయాడు. గతంలో కూడా ఈదే గ్రామానికి చెందిన కృషమానాయుడు గొర్రలు పై కుక్కలు డాడీ చేసి 30 గొర్రెలను చంపివేసాయని గొర్రల పై దాడి చేసిన కుక్కలు కలిచర్ల గ్రామానికి చెందినవి అని గొర్రెలు కాపర్ల దార్లు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సహాయం అందేలా చూడాలని గొర్రెలు కాపర్లు కోరుకుంటూన్నారు.

## బాలికపై అత్యాచారం

### ఫోక్సో కేసు నమోదు

బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధి లో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు. పెద్ద తిప్ప సముద్రం మండలం మల్లెల గ్రామానికి చెందిన ఆంజనేయులు బి. కొత్తకోట పట్టణంలో ఉన్న మైనర్ బాలికను శారీరకంగా లొంగదీసుకుని హత్యాచారానికి ఒడిగట్టాడు. బాధితురాలు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఆంజనేయులుపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు.

## స్త్రీ పురుష నిష్పత్తి సమానంగా చూసే బాధ్యత అందరిది

### డెమో ఆఫీసర్ దేవ శిరోమణి



వీరబల్లి, సూర్యన్యూస్ ప్రస్తుత సమాజంలో స్త్రీ పురుష నిష్పత్తి సమానంగా ఉండేలా చూసే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని డిఎం అండ్ హెచ్ వో కార్యాలయం డెమో ఆఫీసర్ దేవ శిరోమణి తెలిపారు సోమవారం ఆమె మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా అక్కడ సిబ్బంది కి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం గురించి వివరించారు ముఖ్యంగా గర్భంతో ఉన్న స్త్రీలు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోరాదని అలా చేయించుకుంటే చట్టపరిధిలో నేరమని తెలిపారు. అలాగే సాధారణ ప్రసవాలు గురించి తెలియజేశారు. స్త్రీ పురుష నిష్పత్తి సమానంగా లేకుంటే జరిగే అనర్థాల గురించి ఆడపిల్ల ప్రాముఖ్యత గురించి లింగ నిర్ధారణ పరీక్షలు చేసేవారికి వేసే శిక్షల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఆడపిల్లల్ని కాపాడాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. అనవసరంగా సిజేరియన్ ఆపరేషన్ చేయించుకోవడం గురించి దాని ద్వారా తల్లులకు వారి కుటుంబ సభ్యులకు దాని వలన వచ్చే ఇబ్బందుల గురించి అవగాహన కల్పించాలన్నారు. సాధారణ ప్రసవాల వలన తల్లి బిడ్డల ఆరోగ్య పరిస్థితి బాగుంటుందని తెలిపారు. సిజేరియన్ ఆపరేషన్ చేయించుకునే తల్లులకు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మరియు డబ్బులు కూడా వృధా అవుతాయని కావున అత్యవసర పరిస్థితులలో తప్ప సహజంగా సిజేరియన్ ఆపరేషన్ చేయించుకోకూడదని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రు లలో ఎక్కువగా సాధారణ కాన్పులు జరుగుతాయని కావున ప్రభుత్వ ఆసు పత్రు లలోనే కాన్పులు చేయించుకోవాలని గర్భవతుల వాళ్ళ తల్లులకు వివరిం చాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, సిహెచ్ఓ సుధాకర్, హెచ్ ఈ ఉషారాణి, పిహెచ్‌ఎన్ గంగులమ్మ, సూపర్వైజర్ సరోజ, శివయ్య, ఏఎన్ఎంలు ఆశావర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌ఆర్‌ఐటిలో ఉద్యోగ సాధకుల దినోత్సవం




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రూరల్ పరిధిలో లింగాపురం దగ్గరలో ఉన్న సాయిరాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు డైరక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు 2023-2024, విద్యా సంవత్సరంలో వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను గౌరవించడం గుర్తించడం కోసం సోమవారము ఉద్యోగ సాధకుల దినోత్సవం జరుపుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ డా. పాండు రంగన్ రవి తెలియజేస్తు డిటీఇ కార్యాలయం ఎస్‌బిటిఇటి పాలిటెక్నిక్ విద్యార్థులందరికి అనేక ప్లేస్మెంట్ అవకాశాలను అందించాయని అందుకే మా కళాశాలలో 144 మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరేష్. బి, ప్రిన్సిపాల్ కన్సల్టెన్సీ- బరాకిల్ శ ఎస్ శిరీష డిప్యూటీ ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ ఏపీ ఎస్‌పిడిసిఎల్ ప్రొద్దటూరు రూరల్ వారిని అహ్వానించడం జరిగింది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ డిప్లొమా హెూల్డర్స్ కు ఉద్యోగ అవకాశాల గురించి సవివరముగా తెలియజేపి ఈ అవ కా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బ్రెక్స్ ఇండియా ప్రైవేట్ కెల్‌ఎంల్, ఐరా కంపెనీలు ఆఫర్ లెటర్స్‌ను అంద జేశారు. ఎంపికైన విద్యార్థులందరినీ సెక్రటరీ బసిరెడ్డి కళ్యాణ్ రెడ్డి అభినందిస్తు ఎస్‌ఆర్‌ఐటి విద్యార్థుల అభివృద్ధికి కార్యకలాపాలు ప్లేస్ మెంట్ కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ఈ సందర్భముగా ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా. ఏ వెంకటేశ్వరరెడ్డి, హెఓడిలు అధ్యాపకులు, ఉద్యోగాలను సాధించిన విద్యార్థులను అభినందించారు.

# అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలి

## కమిషనర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్

కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్ : నగర పాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విసిట్ లో భాగంగా పుట్లంపల్లి ఎం సి సి , ఎం ఆర్ఎఫ్ ఇండస్ట్రీయల్ ఎస్టేట్,ఉక్కాయపల్లి గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ఆకులవీది, వినాయక నగర్ జిటిఎస్‌లను శానిటేషన్ విభాగ ఇంజనీరింగ్ విబాగా అధికారులతో కలిసి పరిశీలించారు.పుట్లంపల్లి ఎంసిసి ముందు భాగంలో వేసిన కంపోస్ట్ క్లీన్ చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు వారంరోజుల నుండి ప్రతి జోన్ నుండి వచ్చిన తడిపొడి చెత్త వివరాలను పరిశీలించి తడి చెత్త సేకరణ ప్రతిరోజు 6 టన్నులకు తగ్గకుండా సేకరించాలని అధికారులకు సూచన లిచ్చారు ఎంసిసి నందు ఎలక్ట్రికల్ లైట్స్ ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగం వారికి సూచించారు గోశాల నుండి కౌ డంగ్ ఎంసీసీ కి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు. షద్దర్ మిషన్ నందు చేయవల సిన మార్పులను చేయించే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. కంపాక్టర్ బిన్స్ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఎంఆర్ఎఫ్ ప్లాంటును పరిశీలించిన కమిషనర్ వెట్ వెస్ట్ రీసైకిల్ చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బేలింగ్ మిషన్ ఇతర మిషనరీస్ వెంటనే ఆర్డర్ పెట్టుకునే విధంగా చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్ వారిని ఆదేశించారు. ఎం ఆర్ ఎఫ్ నందు పవన్ కనెక్షన్ ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. సి అండ్ డి వేస్ట్ ప్లాంట్ ఏర్పాటు పనులను పరిశీలించి వెహికల్స్ వచ్చి వెళ్ళుటకు పాత ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంట్రన్స్ నందు పైప్ కల్వర్టు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.సిఅండ్‌డి ప్లాంట్‌కు సంబంధిం చిన మిషనరీ వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉక్కాయపల్లి జిటిఎస్ గంబుషియా ఫిష్ ట్యాంక్‌లను పరిశీలించి ట్యాంకుల అడుగు భాగము న మట్టి ఏర్పాటు చేసి లోటస్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలనీ సూచించారువేర్మీ కంపోస్ట్ ప్లాంట్ కు వాటర్ కనెక్షన్ త్రీఫేస్ ఎలక్ట్రికల్ పవర్ కనెక్షన్ ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. ఆకుల వీధి వద్ద ఏర్పాటు చేసినటువంటి ప్రజా ఆరోగ్య కేంద్రం స్టడీ హాల్ లను పరిశీలించి డ్యామేజ్ అయిన పైకప్పు మార్చే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు ఆరోగ్య కేంద్రం వెనకవైపు టాయిలెట్స్ నిర్మించాలని శానిటేషన్ విభాగ అధికారులకు సూచించారు. వినాయకనగర్ జిటిఎస్ గార్బేజ్ సంబంధిత రిజిస్టర్‌లను పరిశీలించిన కమిషనర్ ప్రవీణ్ చంద్ జి టి ఎస్ వద్ద గార్బజ్ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు జిటిఎస్ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్నఎం సిసి పనులను పరిశీలించి వర్కింగ్ ఎస్టిమేషన్స్ తయారు చేయవలసిందిగా సూచనలిచ్చారు తడి, పొడి చెత్త ఎగిరిగేషన్ ప్రజలతోనే చేయించే విధంగా చర్యలు చేపట్టాలని శానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు.పెండింగ్ ఉన్న ట్రేడ్ లైసెన్స్ లను వెంటనే పూర్తి చేయు విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు

# 30న సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలో సోమవారం మీడియా సమావేశం లో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 30వ తారీఖున ఉదయం 10 గంటలకు సిఐటియు సభ్యులందరూ పాత బస్టాండ్ వద్ద ఉన్న సిఐటియు ఆఫీసుకు చేరుకోవాలని కోరారు. సిఐటియు నాయకత్వం ప్రతి కార్మికుని ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా చూడాలని తెలిపారు. సిఐటియు ఏర్పడి 54 సంవత్సరాలు కావస్తుంది 1970లో సిఐటియు ఆవిర్భావం జరిగింది ఆ రోజు నుండి ఈరోజు వరకు కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులకు అండగా ఏ సమస్య వచ్చినా పరిష్కార దిశలో ఆలోచన చేస్తున్న సిఐటియు ఆవిర్భావ జండా ఆవిష్కరణ జయప్రదంగా జరపాలని సిఐటియు అనుబంధ రంగాలైన ప్రతి కార్మికుడు జయప్రదం చేయాలని కోరారు ప్రభుత్వాలు కార్మికుల పట్ల కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభించినప్పుడు వెంటనే స్పందించి కార్మికులకు అండగా నిలిచి వారిని చైతన్య మార్గంలో నడిపించడంలో సిఐటియు దేశంలోనే మొదటిగా నిలుస్తున్నదని అన్నారు సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండుగలాగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి బి విజయకుమార్ ఆటో యూనియన్ కార్యదర్శి పి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్యాయత్నం



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : బి.కొత్తకోట, కమ్మొల్ల పల్లెలో కుటుంబ సమస్యలతో భర్త మంద లించాడని ఓ వివాహిత పురుగు మందు తాగి ఆత్మ హత్యా యత్నంకు పాల్ప డింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని శంకరాపురం పంచాయతీ, కమ్మొల్ల పల్లెకు చెందిన ఉత్తమ రెడ్డి కుటుంబ సమస్యల కారణంగా భార్య తిమ్మమ(30)ను మందలించాడు. తీవ్ర మనస్తాపం చెందిన ఆమె టమోటా చెట్లకు కొట్టడానికి తెచ్చి తమ ఇంట్లో ఉంచిన పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడి ఆస్పత్రిలో చేరింది. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో, ప్రాణాపాయం తప్పి కోలుకుంటుందని తెలిపారు.

# నేడు నాగార్జున ఐటిఐలో జాబ్ మేళా

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలోని మైదుకూరు రోడ్డులోని నాగార్జున ఐటిఐలో మంగళవారం ఉదయం 9 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. కొప్పర్తి సమీపంలోని ఎలక్ట్రానిక్ కంపెనీలో ఉద్యోగాల కోసం ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల వారు కళాశాలలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# యాచకురాలు మృతదేహానికి అంత్యక్రియలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని యాచకురాలు (35) మరణించగా అంత్యక్రియలు చేయడానికి బంధువులు లేకపోవడంతో ఎర్రగుంట్ల పోలీస్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్‌రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం సాయంత్రం హిందు స్మశాన వాటికలో సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్,పోలీసు సిబ్బంది పిరోజ్ యాదవ్,కృపా ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు,సురేష్, కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ మద్యం పట్టివేత



నందలూరు, మేజర్ న్యూస్ నందలూరు మండల పోలీసు స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వచసిన 40 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. అబ్దుల్ జహీర్ మాట్లాడుతూ ఎస్. పి ఆదేశాల మేరకు మండలంలో చేపట్టిన తనిఖీలో నల్లతిమ్మయ గారి పల్లి పంచాయితీ నందు సుబ్బారెడ్డి పొలాల్లో నిలవ ఉంచిన 40 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని, పక్కా సమాచారంతో పొలాల్లో సోదాలు నిర్వహించగా అక్రమంగా నిలువ ఉంచిన మద్యంబాటిళ్లు దొరికినట్లు ఆయన తెలిపారు. సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

## ఎంపీడీవో కృష్ణమూర్తి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని సమస్యలపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలని ఎంపీడీవో కృష్ణమూర్తి ఆదేశిం చారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన అత్యవసర మండల సర్వసభ్య సమావేశంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఖరీఫ్ సీజన్ కు రైతులకు సరిపడా వేరుశెనగ విత్తన కాయలు పంపిణీ చేయాలన్నారు. వర్షాకాలం దృశ్య మారుమూల గ్రామాలలో తాగునీటి కాలుష్యం, పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అశోక్ మాట్లా డుతూ మండలంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేశామని ఎక్కడైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తేవాలన్నారు. కోసువారిపల్లి డాక్టర్ ముని కుమార్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో ముందస్తుగా తాగునీటి ట్యాంకులు శుభ్రం తో పాటు పారిశుధ్యం పై అవగాహన, ముందస్తుగా వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తల సహకారంతో ఆరోగ్య సూత్రాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఏపీఎం గంగాధర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఆసరా తోపాటు చేయూత నిధులు బ్యాంకు ఖాతాలో జమ చేశామని లబ్ధిదారులు పొందాలని సూచించారు. ఈ మండల సర్వసభ్య సమావేశంలో ఏవో రమణ కుమార్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కోటిరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, ఆర్ బి కే చైర్మన్ రెడ్డి మల్ రెడ్డి, ఎంపీటీసీ సరోజమ్మ, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, ఏపీవో అంజనప్ప, ఎంఈఓ త్యాగరాజు,ఏఈలు హరినాథ్, సుజాత, అరెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రెడ్డి ప్రసాద్, బివో రామరాజు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు, రేపు కోర్టులో గంగమ్మ జాతర

## అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు



మదనపల్లి,మేజర్ న్యూస్ : బండమీదకమ్మపల్లి భక్తులు,న్యాయ వాదుల సహకారంతో నేడు,రేపు ఆనగా (మంగళవారం,బుధవారం) కోర్టులో గంగమ్మ జాతర అత్యంత వైభవంగా జరగనుంది.ఇందుకోసం అంగరంగ వైభవంగా ఏర్పాట్లు పూర్తి చేశారు.అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.కోర్టులో గంగమ్మ జాతరకున్న ప్రత్యేక చరిత్రను దృష్టిలో ఉంచుకొని ఎంతో ప్రతిష్టాత్మకంగా వేడుకలు జరిపేందుకు భక్తాదులు సన్నద్ధమయ్యారు.ఇందులో భాగంగా మంగళవారం రాత్రి అమ్మవారి ప్రతిష్ట భక్తిశ్రద్ధల మధ్య జరగనుంది.అలాగే రాత్రి తిరణాల కొనసాగుతుంది. 29వ తేదీ బుధవారం పగలు తిరుణాల సాయంత్రం నుండి కీలు గుర్రాలు, మేళతాళాలు, పిల్లనగ్రోవి బృందాలతో అమ్మవారి ఊరేగింపు అత్యంత వైభవంగా కొనసాగనుంది.కావున కోర్టులో గంగమ్మ జాతరకు పుర ప్రజలు, భక్తాదులు, పెద్దఎత్తున పాల్గొని, అమ్మవారి కృపా కటాక్షానికి పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించి ఆయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు పొందాలని ఉత్సవ నిర్వాహకులు కోరారు.ప్రతి ఏటా ఎంతో వైభవంగా జరిగే కోర్టులో గంగమ్మ జాతరను పురస్కరించుకొని ఈ ఏడాది మరింత శోభాయమానంగా అమ్మవారి ఆలయాన్ని,పట్టణ పురవీధులను తీర్చిదిద్దారు.రంగు రంగుల విద్యుత్ దీపాలతో పాటు,అమ్మవారి డిజిటల్ లైటింగ్ బోర్డులు ప్రజలను, అమ్మవారి భక్తులను విశేషంగా ఆకట్టుకొంటున్నాయి.ఈ జాతర సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,శాంతి భద్రతలకు భంగం కలిగే పరిస్థితులు రాకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని వారు తెలిపారు.కోర్టులో గంగమ్మ తల్లి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా శోభాయమానంగా తీర్చిదిద్దారు.ఆధ్యాత్మిక పండుగ వాతావరణంలో రెండు రోజులపాటు జాతర (తిరుణాల) కొనసాగుతుంది.

# మట్టి మాఫియాపై బహిరంగ విచారణకు సిద్ధమా?

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్



వేంపల్లె మేజర్‌న్యూస్: ఏపి సిఎం స్వంత నియోజక వర్గం వేంపల్లెలో అక్రమంగా మట్టిని తోలుతున్న వైకాపా ఎంపీటీసీ భోజనపల్లి భారతి బహిరంగ విచారణకు సిద్ధమా అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన బిజెపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అలాగే పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల పేర్లు చెప్పుకుని అక్రమంగా మట్టిని తోలింది వాస్తవం కదా? తనకు మైనింగ్ అధికారులు ఒక హెక్టార్ అనుమతిస్తే వందల ఎకరాల్లో అక్రమంగా మట్టిని తోలింది వాస్తవమన్నారు. బిజెపి నేతలు ఫిర్యాదు చేసినప్పుడే కదా మీకు రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించిందన్నారు. అంత వరకు మీరు మీకున్న లీజు అనుమతి ఎక్కడ ఉందో! తెలియకుండానే అధికారాన్ని అడ్డుపెట్టుకుని, ఇష్టం వచ్చినట్లు మట్టిని తోలి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టింది వాస్తవం కాదా అని నిలదీశారు. వేంపల్లెలో ఏవరిని అడిగినా అక్రమంగా మట్టి తోలుతున్నది ఏవరు అనే విషయాన్ని చెబుతారన్నారు. ఇటీవల చింతలమడుగుపల్లి గ్రామానికి చెందిన రైతులు తమ పొలాలకు మట్టిని తోలుకుంటుంటే పోలీసులకు ఫిర్యాదు చేసి పట్టించింది మీరు కాదా? అని ప్రశ్నించారు. తనకు సిఎం వైఎస్ జగన్, వైఎస్ భారతి, వైఎస్ షర్మిలాలు తెలుసని అధికారులను బెదిరించింది మీరు కాదా?, గత రెండు రోజుల క్రితం స్థానిక తహసీల్దార్ కు సిఎం సతిమణి వైఎస్ భారతి, తల్లి వైఎస్ విజయమ్మతో ఫోన్ చేయించి నాకు న్యాయం చేయండి అని అడిగింది మీరు కాదా? సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, భారతి, విజయమ్మ, షర్మిల, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లతో సెల్ఫీలు తీసుకుని, వాటిని స్థానిక అధికారులకు చూపించి వీరందరి సపోర్ట్ నాకుందని వాళ్లను బెదిరించింది మీరు కాదా? గతంలో విధులు నిర్వహించిన తహసీల్దార్ ను బెదిరించిన సంగతి వాస్తవం కాదా? మట్టి మాఫియతో కోట్లు గడించిన విషయం వాస్తవం కాదా? మీ లీజు గడువు ముగిసి 6 మాసాలు గడుస్తున్నా ఎన్ని క్యూబిక్ మీటర్ల మేర మీరు అక్రమంగా మట్టిని తోలారని నిరూపించేందుకు బిజెపి సిద్దంగా ఉందన్నారు. చట్ట పరంగా తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, దీనిపై ఎంతవరకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామచంద్రారెడ్డి, విజయ లక్ష్మి, సుస్మా, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇక 8 రోజులే...

మొదటిపేజీ తరువాయి

ఉండాలని, మళ్లీ జగనన్న సిఎం కావాలని శ్రీకాంత్ రెడ్డి స్వామి వారిని ప్రార్థించారు.

కట్టుదిట్టమైన భద్రత నడుమ కౌంటింగ్....

వచ్చే నెల 4న జరిగే సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని కట్టుదిట్టమైన భద్రత నడుమ సజావుగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జిల్లా ఎస్పీ కృష్ణారావులు ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో పాటు ఈవిఎంలను సురక్షితంగా భద్రపరిచారు. కౌంటింగ్ కేంద్రంలో నిరంతర నిఘా కెమెరాలు, ప్రత్యేక భద్రత సిబ్బందిని నియమించారు. జూన్ 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ప్రత్యేక నిఘాతో పాటు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసులు ఆంక్షలను కఠినతరం చేశారు.

ఇంకా ఎనిమిది రోజులు.....

ఈనెల 13న ఎన్నికలు పూర్తి అయి వచ్చే నెల 4న కౌంటింగ్కు సుమారు ఎనిమిది రోజులు సమయం ఉంది. దీంతో పోటీ చేసిన అభ్యర్థులు ఇంకా విశ్రాంతి లోను, క్యాంపుల్లోనే ఉన్నారు. కౌంటింగ్ సమయం దగ్గర పడే కొద్దీ అనుచరులు, కౌంటింగ్ ఏజెంట్లతో కలిసి వ్యూహ రచన చేసుకోవాల్సి ఉంటుంది. ఇక రోజు గడిచే కొద్ది అభ్యర్థుల్లోనూ ఉత్కంఠ ప్రారంభం అయింది. గెలుపు మంత్రం ఎవరిని వరిస్తుందన్నది అందరి మదిని తొలిచేస్తుంది. అయితే ఇద్దరిలో గెలుపు ఒకరిని మాత్రమే వరిస్తుందన్నది జగమెరిగిన సత్యం. ఎన్నికలు జరగడం, గెలుపు ఓటమిలు సర్వసాదారణమే. కాబట్టి ఎవరు గెలిచిన, ఎవరు ఓడిన అందరూ విజేతలని భావించాలి.

కౌటింగ్ ఏజెంట్ల నియామకంపై దృష్టి...

సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన ఇరుపార్టీల అభ్యర్థులు కౌటింగ్ ఏజెంట్ల నియామకంపై దృష్టి సారించారు. కౌటింగ్ ప్రక్రియాపై మంచి అవగాహన, నమ్మకం, అనుభవం, నిష్ణాతులైన వ్యక్తులను ఎంపిక చేసేందుకు కసరత్తు మొదలైంది. కౌటింగ్ కేంద్రంలోకి మొబైల్స్ తీసుకుని వెళ్లడం నిషేధం ఉంది. కౌంటింగ్ లో మొదట పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ జరగనుంది. ఆ తర్వాత బూతులు వారిగా కౌంటింగ్ జరగనుంది.

# మామిడి పండ్లపై కెమి..'కిల్స్'

మొదటిపేజీ తరువాయి



కనపడగానే... కొనేసి తింటూ ఉంటాము. ఎంతో రుచిగా ఉండే ఈ పండ్ల కోసం చిన్నా - పెద్ద తేడా లేకుండా అంతా ఇష్టంగా తింటారు. వేసవికాలం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసే వాళ్లు కూడా ఉన్నారు అనడంలో అతిశక్తి లేదు. మార్కెట్లోకి మామిడి పండ్లు రాగానే కొని తినేయాలని ఆత్రుత పడుతూ ఉంటారు. మార్కెట్లో దొరికిన అన్ని పండ్లు మన ఆరోగ్యానికి మంచిది కాకపోవచ్చు. ఎందుకంటే ఈ మామిడి పండ్ల లోను కల్తీ చేసేవారు ఉన్నారు. అయితే త్వరగా పచ్చికాయలు పండ్లు కావాలని ఉద్దేశంతో కొంతమంది కెమికల్స్‌తో పండిస్తున్నారు. బాగా చెట్లపై పండాల్సిన మామిడి పండ్లు... రసాయనాలతో తొందరగా పక్వానికి వస్తున్నాయి. తద్వారా ఎన్నో ఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంది. వ్యాపారులు వారివారి సామర్థ్యానికి ప్రకృతి సిద్ధంగా పండించిన పండ్లపై ఎక్కువకాలం నిల్వ ఉంచేందుకు ఆరోగ్యానికి హాని చేసే రసాయనాలను చల్లుతూ వాటిని మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఈ పండ్లను తినడం వల్ల అనారోగ్యాలను కొనితెచ్చుకున్నట్లు అవుతుంది. ఈ విషయం తెలియక వాటిని ఎంతోమంది తిని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అంతేకాదు కొందరు ముఠాగా ఏర్పడి ప్రజలకు ఎంతో హాని కలిగించే చర్యలకు పాల్పడుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఇంత జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులలో కొంచమైనా చలనం లేదని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది తినాలన్నా... భయం వేసే పరిస్థితులు వచ్చాయి. తినే పదార్థాలు... ఆహారంలో ఏమి కలుపుతున్నారో కూడా తెలియనంత ప్రతిరోజు అనేక రకాల తీపి పదార్థాలు కలుషితమవుతున్నాయి. ఇక ప్రకృతి సిద్ధమైన పండ్లను తినాలన్నా... ఇప్పుడు ఒక క్షణం ఆలోచించాల్సి వస్తుంది. చివరకు తినే పండ్ల పైన కూడా ప్రాణాంతక రసాయనాలు చల్లడంతో కొనేసి తినేస్తూ ఉంటాము. కానీ అలా కెమికల్స్ వలన పండిన కాయలతో ఆరోగ్యానికి మేలు జరగకపోగా. ఇతర సమస్యలు ఉత్పన్నమవుతాయి. కొందరు వ్యాపారులు పని కట్టుకొని చేస్తున్నారు. ఇవేమీ తెలియక చూడగానే నోరూరించే పండ్లలను తిని అమాయకులు ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. ప్రస్తుతం మామిడిపండ్ల సీజన్ ప్రారంభమైంది. దాదాపు నాలుగు నెలల పాటు ఎక్కడపడితే అక్కడ వాటిని విక్రయిస్తుంటారు. అయితే వీటిపై వ్యాపారులకు ఎక్కువగా లాభం వచ్చే అవకాశం ఉండడంతో అధిక కాలం నాణ్యతగా ఉండేందుకు ప్రకృతి సిద్ధమైన మామిడి పండ్లపై తీవ్ర అనారొగ్యానికి కారణమయ్యే రసాయనాలను వ్యాపారులు చల్లుతున్నారు. దా దా ప్ు ఎక్కువగా మామిడికాయలు తొందరగా పండడానికి ప్రధానంగా ప్రాణాంతకమైన కాల్షి యం కార్బైడ్ పొడి... ఇథలిన్ లను మామిడి పండ్ల పై చల్లుతూ ఉంటారు. ఇది మార్కెట్లో చాలా చీప్ గా దొరుకు తుంది. ఎక్కువగా దీనిని వాడుతూ ఉంటారు. ఇలా చల్ల డం ద్వారా ఎన్ని రోజులైనా సరే... మామిడి పండ్లు ఎంతో తాజాగా ఉన్నట్లు కనిపిస్తుంటాయి. తనిఖీలు ఎక్కడా లేవు ప్రజల ప్రాణాలపై చెలగాట మాడుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకునే నాథుడు లేదని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసి నా మామిడి పండ్లు కనబడుతున్నాయి వాటిని తింటే హానికరం అని తెలిసినా కూడా తప్పని పరిస్థితులలో కొనుగోలు చేస్తున్నామని ప్రజలు తెలుపు తున్నారు. కొందరు మామిడి పండ్లను నిల్వ ఉంచి పండ్లపై హాని కరమైన పౌడర్ చల్లు తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరి స్తారన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటివరకు ఎక్కడ కూడా వ్యాపారస్తులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. కాల్షియం కార్బైడ్ రసాయనాలు చల్లిన పండ్లను తినడం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. రసాయనాలు కలిగిన ఆహార పదార్థాలు క్యాన్సర్ వంటి మహమ్మారి వ్యాధులకు కారణం కావచ్చు అధ్యయనాల ప్రకారం మామిడి పండ్లను పండించడానికి ఉపయోగించే క్యాల్షియం కార్బైట్ రసాయనం నరాలపై ప్రభావం కూడా చూపుతుంది. దీనివల్ల తల నొప్పి.. డయేరియా... అలసట.. అధికంగా నిద్రపోవడం. జ్ఞాపకశక్తిని కోల్పోవడం... నరాల సమస్యలు వంటివి వస్తాయి. అంతేకాదు కాబోలు... అలాంటి పండ్లు నోట్లో పెట్టుకోగానే నోరు మండినట్లు కనిపిస్తుంది. కొందరికి అయితే కడుపులో నొప్పి... వాంతులు... విరోచనాలు కూడా అవుతూఉంటాయి. అంతేకాకుండా క్యాన్సర్ కూడా వస్తుందని డాక్టర్లు హెచ్చ రిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కౌంటింగ్ ప్రక్రియపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలి

మొదటిపేజీ తరువాయి



పార్లమెంట్ మరియు జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు మొత్తం 12 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ప్రతి కౌంటింగ్ హాలులో 14 టేబుల్స్ ఏర్పాటు చేస్తారని, ఆయా నియోజకవర్గాలలో పోలైన ఓట్ల సంఖ్యను బట్టి 17 నుండి 21 రౌండ్ల వరకు ఈవీఎం కౌంటింగ్ ఉంటుందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ నిమిత్తం ఆయా నియోజకవర్గ కౌంటింగ్ హాలులో రెండు నుంచి నాలుగు టేబుల్స్ వరకు ఏర్పాటు చేస్తారని చెప్పారు. రాజంపేట పార్లమెంట్ పోస్టల్ బ్యాలెట్ నిమిత్తం విడిగా ఒక కౌంటింగ్ హాలులో 20 టేబుల్స్ ఏర్పాటు చేసి లెక్కించడం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కొరకు ప్రతి టేబుల్ కు ఒక ఏఆర్ఓ, ఒక సూపర్‌వైజర్ ఇద్దరు అసిస్టెంట్లు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎం కౌంటింగ్ నిమిత్తం ప్రతి టేబుల్ కు ముగ్గురు సిబ్బంది ఉంటారని... ఇందులో ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారన్నారు. ఈ మేరకు ఈవీఎంలలోని ఓట్ల కౌంటింగ్ నిమిత్తం అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు 154 మంది సూపర్వైజర్లు, 175 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 138 మంది మైక్రో అబ్జర్వర్లు మొత్తం 467 మంది సిబ్బందిని నియమించడమైనదన్నారు. అలాగే పార్లమెంటుకు సంబంధించి 143 మంది సూపర్వైజర్లు, 168 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 140 మంది మైక్రో అబ్జర్వర్లు మొత్తం 451 మందిని నియమిస్తున్నారని, మొత్తం అసెంబ్లీ మరియు పార్లమెంటుకు సంబంధించి రిజర్వుతో సహా 918 మంది సిబ్బందిని నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు సిబ్బంది ఎటువంటి కంగారు, గందరగోళం లేకుండా ప్రశాంతమైన మనస్సుతో కౌంటింగ్ విధులకు హాజరు కావాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది విధులకు సంబందించిన 3వ ర్యాండమైజేషన్ అదేరోజు ఉదయం అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించి కౌంటింగ్ టేబుల్స్ కేటాయించడం జరుగుతుందని చెప్పారు. కాబట్టి కౌంటింగ్ అధికారులు, సిబ్బంది అందరూ కౌంటింగ్ రోజు ఉదయం 5 గంటలకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. తమకు కేటాయించిన నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ సెంటర్ కు వెళ్లి రిటర్నింగ్ అధికారికి రిపోర్ట్ చేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి ఎన్నికల సంఘం జారీ చేసిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. శిక్షణా సమయంలో అన్ని అంశాలపై క్షుణ్ణంగా అవగాహన పెంచుకోవాలని, ఏదైనా సమస్య ఎదురైతే రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని, వాటిని సిబ్బందికి శిక్షణలో తెలియజేయడమే కాక, నేడు స్వయంగా హాండ్స్ ఆన్ శిక్షణ కూడా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సరైన కారణం లేకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటును తిరస్కరించకూడన్నారు. మరలా ఈనెల 29 నుంచి 31 వరకు మరొక దఫా శిక్షణ ఇస్తారని, ఈ శిక్షణ ద్వారా మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియను విజయవంతం చేయాలని చెప్పారు. సిబ్బంది తమ సందేహాలను రిటర్నింగ్ అధికారిని అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణరావు, ఆయా నియోజకవర్గ రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, తాసిల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠతకు 8 రోజులే..!



- రాజంపేటలో ఊపుమీదున్న ఇరు పార్టీల నేతలు
- గ్రామ వార్డుల్లో టెన్షన్.. టెన్షన్
- ఈ నెలాఖరువరకు ఇంటికి రాని నేతలు
- నియోజకవర్గం అంతా పందెం సందడి

వీరబల్లి మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం, జమ్మల మడుగు రాజకీయాలు చాలా హాట్ టాపిక్‌గా మారాయి, రాజంపేట రాజకీయం మాత్రం మం చి కాక మీద ఉంది, ఏ పార్టీ గెలుస్తుందని సంగతి పక్కన పెడితే గ్రామ, వార్డుల్లో మాత్రం రాజకీయ వేడి ఏమాత్రం తగ్గినట్టు లేదు, చోటా మోటా నేత లు ఇప్పటికే ఊర్లు వదిలి ఆధ్యాత్మిక కేంద్రాల్లో పర్యటిస్తుంటే లోకల్ నేతలు మాత్రం మా పార్టీ గెలు స్తుంది అంటే కాదు మా పార్టీ గెలుస్తుంది అంటూ పందాలు కాస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత పోలింగ్ సుదీర్ఘకాలం వ్యవధి ఉం డడంతో ఎన్నికల వ్యయం పెరగడం క్యాడర్నుని రంతరం సంరక్షించుకోవడానికి ఎక్కువ మొతా న్ని వ్యయం చేయడం... అభ్యర్థులకు తలనొప్పిగా మారింది, ఎన్నికల పోలింగ్ అయిందనే సరికి కౌంటింగ్ సమయం ఎక్కువ రోజులు ఉండడంతో అభ్యర్థులు ఆందోళ నకు లోనయ్యారు. ఎలాగో ఎన్నికల ప్రచారం కోసం రాత్రి బవ ళ్ళు కష్టపడి తిరగడంతో ఇప్పుడైనా రిలాక్స్ కోసం ఊరు వదిలి వేరువేరు ప్రాంతాలకుసేద తీరేందుకు వెళ్లిపోయారు. అసలు నేతలు ఊర్లో లేకపోయినా రాజకీయ సందడి గ్రామాలు వార్డుల్లో మునిగి తేలుతున్నాయి. ఏ ఏ గ్రామాల్లో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పడ్డాయో లెక్కలేసుకుంటూనే అందులో మన ఓట్లు ఎన్ని ప్రత్యర్థి పార్టీకి ఎన్ని అనే వాదోపవాదాలతో ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుం ది. మరో తొమ్మిది రోజుల్లో కౌంటింగ్ కు అధికార యంత్రంగం ఏర్పాటు చేస్తుంది, జూన్ 4న గెలిచేది ఎవరో ఓడేది ఎవరో తేలిపోనుంది, కానీ అంత వరకు ఆగలేక ఇప్పటి నుంచి తలరాతలను ఎవరు చెబుతారు అని ముం దే ఫలితం రాబట్టే యత్నం చేస్తున్నారు. తమకు అనుకూలంగా ఫలితం రాకపోతే పరిస్థితి ఏంటి అనే లెక్కల్లోనూ కొందరు నేతలు తల మునకలై పోతున్నారు. ఈసారి ఫలితం తమదే అన్నట్టుగా ప్రధాన పార్టీల ముఖ్య నేతలు వ్యవహ రించడం కేడర్లు గందరగోళానికి దారితీస్తుంది. ఓటర్ నాడీ ఎవరికి అంతు పట్టాక పోయినా ఊహించని విధంగా తిరిగిన ఓటింగ్ సైతం పై మాత్రం మీరు పార్టీల నేతలు ఆశలు పెట్టుకున్నారు. అందుకు తగ్గట్టుగానే ఎవరి ప్రణాళికలను వారు అమలు చేసుకునేందుక తహతహలాడుతున్నారు. సరిగ్గా తొమ్మిది రోజు ల్లో కౌంటింగ్ పూర్తికానుంది అంటే ఇన్ని రోజుల ఉత్కంఠకు ఆరోజు తెరపడనుంది. ఆరోజు కోసం అంత ఉత్కంఠ తో ఎదురుచూస్తున్నారు. రాష్ట్రం లోనే రాజంపేట కు ఒక ప్రత్యేకత ఉంది, అం దరి చూపు రాజంపేట మీదనే ఉంది అయితే ఇంతకు ఏ పార్టీ గెలుస్తారో అన్న సంగతి పక్కన పెడితే, ఇరు పార్టీల నాయకుల జోరు రాజంపేట లో హాట్ హాట్ గా ఉంది.

# వైకాపా ఆధ్వర్యంలో సమస్తం లూటీ

## పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ సమస్త వనరులను లూటీ చేసి కొత్త ట్రెండ్ ను జగన్మోహన్ రెడ్డి రికార్డ్ సృష్టించారని, అధికారులను తొత్తులుగా మార్చుకొని అడ్డగోలుగా దోచుకున్నారని, రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి కొత్త ట్రెండు సృష్టించాడని నిస్సిగ్గుగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని, రాష్ట్రంలో సమస్త వనరులను దోచుకొని కొత్త ట్రెండు సృష్టించాడని, జగన్మోహన్ రెడ్డి అధికారులను తొత్తులుగా మార్చుకొని తన పబ్బం గడుపుకొని, నేడు వారిని గాలికి వదిలేసారని అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా దళితులకు ఇచ్చే పథకాలను మూసేసి కొత్త ట్రెండ్ సృష్టించారో చెప్పాలని,జగన్మోహన్ రెడ్డి దళితుడైన సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన హంతకుడిని పక్కన పెట్టుకొని రాజకీయం చేసిన ఘనత నీకే దగ్గుతుందని, దళితుడైన డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడిని చేసి హింసించి చంపిన చరిత్ర, అలాగే నీ సొంత బాబాయిని చంపి రాజకీయంగా వాడుకున్న చరిత్ర ఇలాంటివన్నీ చేసి ఒక్క ట్రెండ్ సృష్టించడమే కాకుండా నేడు చీఫ్ సెక్రటరీగా ఉన్నటువంటి జవహర్ రెడ్డి విశాఖపట్నం రాజధానిగా ఉంటుందని చెప్పి, ఆ చుట్టుపక్కల ఉన్న దళిత భూములు అన్నిటిని తన అనుచరుల పేరు మీద రాసుకొని, దళితుల నోట్లో మట్టి కొట్టి రాజధాని విశాఖపట్నం కు వస్తుందని ప్రజలను నమ్మించి ఆ భూములు అమ్ముకోవాలని చూస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రవర్తిస్తున్న చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, ఎన్నికల్లో జరిగినటువంటి అవకతవకలన్నిటికీ కారకుడు అయినటువంటి జవహర్ రెడ్డిని ఇంతవరకు మార్చకుండా ఎన్నికల కౌంటింగ్ వారు ఉంటే ఇంకా ఎన్ని అరాచకాలు జరుగుతాయని ప్రజలు భయపడుతున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా మొన్న మాచర్లలో చూసిన ఘటనే ఉదాహరణ అని, సంఘటన జరిగిన పది రోజులకు గాని బూతులో జరిగిన వీడియో బయటకు రాలేదని ,అది లైవ్ వెబ్ కాస్టింగ్ అంటే అధికారులందరూ కూడా దాన్ని చూస్తూ ఉంటారని ,అవి జరిగిన రోజే చర్య తీసుకుని ఉంటే ఈరోజు మాచర్లలో ఇంత మంది కార్యకర్తల పైన దాడులు, ప్రజల మానప్రాణాలకు ఇబ్బంది కలిగేది కాదని, అక్కడున్న పోలీసు వ్యవస్థ గాని, ఎన్నికల వ్యవస్థ గాని పూర్తిగా మీ కంట్రోల్లో పనిచేస్తున్నట్టుంది గాని ఎవరికి న్యాయం చేసే విధంగా మీరు వ్యవహరించలేదని ,కాబట్టి తక్షణమే జవహర్ రెడ్డిని తొలగించి ఆ స్థానంలో నిజాయితీగల అధికారిని నియమించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ న్యూ మోర్చా పట్టణ అధ్యక్షులు బొజ్జ అభిరామ్ పట్టణ ఉపాధ్యక్షులు పాకం రవి పాల్గొన్నారు.

## ఆకేపాటి సుబ్బారెడ్డికి నివాళులర్పించిన బత్యాల

పుల్లంపేట, మేజర్ న్యూస్ సోమవారం నాడు రైల్వేకోడూరు నియోజక వర్గం పుల్లంపేట టౌన్ పార్వతీపురం నివాసి మృదు స్వభావి కల్లాకపటం లేని వ్యక్తి ఆకేపాటి సుబ్బారెడ్డి ఆకస్మికం గా మృతి చెందగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియో జకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపయోగంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ క్వార్టర్స్



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండటమే వల్ల అసాంఘిక కార్యకలా పాలకు నిలయంగా మారుతోందిజ మండలంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అసిస్టెంట్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఉన్నప్పుడు మండల రెవెన్యూ కోటర్స్ ఎప్పుడూ కూడా ప్రజలతో కలకలలాడుతూ ఉండేవి నేడు పిచ్చి మొక్కలతో రెవెన్యూ క్వార్టర్స్ కనిపిస్తున్నాయి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను వివరణ కోరగా తొందరలో ఆ కార్యాలయాన్ని ఉపయోగించుకుంటామని తెలియజేశారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు



సిద్ధవటం ,మేజర్ న్యూస్ మండలంలోని 21 రోజులుగా సర్వే ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారిని భవిత కేంద్రంలో చేర్పి స్తున్నట్లు సమ్మిళిత విద్య ఉపాధ్యాయులు పద్మావతి తెలియజేశారు. సోమ వారం సిద్ధవటం మండలంలోని ఇంటింటికి తిరిగి ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించడం జరిగింది. ఇందులో భాగంగా మండల విద్యాశాఖ అధికారి ఎం శంకరయ్య ఈ సర్వేను పరిశీలించడం జరిగినది. సర్వే ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారికి ప్రభుత్వం అందించే పెన్షన్ మరియు ఉపకరణాల గురించి వివరించడం జరిగింది అలాగే భవిత కేంద్రం లో నిర్వహించే ఫిజియోథెరపీ మరియు బోధన, బోధనేతర అంశాలను గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఆర్పిలు పాల్గొన్నారు.

## ఎర్రఇసుక, మట్టి మాఫియాను ఆపేదెవరు ?





కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలో పాత రామాపురం సింగరాయపల్లె ఫారెస్టర్ బంగ్లా రామాపురం గ్రామంలలో సగిలేరు వాగు లో చెన్నుపల్లి చెరువు పెండ్లిమరి చెరువు ఇంకా మండలంలో కొన్ని చెరువులలో నుంచి మట్టిని విచ్చలవిడిగా చెలరేగిపోతున్న ఎర్ర ఇసుక మట్టి మాఫియా అర్ధరాత్రి పూట ఇష్టారాజ్యంగా సగిలేరు వాగులోని నుంచి తరలిస్తున్నారు. ఎన్నికల సమయంలో అధికారులందరూ ఎన్నికల విధుల్లో ఉన్నారని తెలుసు కొని మమ్మల్ని ఆపేదెవరు అన్న విధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గతంలో మైనింగ్ ఏడి దెబ్బకు భయపడేవారు వారు విధించు జరిమానా దెబ్బకు ఎర్ర ఇసుక మాఫియా బెంబేలెత్తిపోయేవారు

**ఎర్ర ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డేది ?**

మరి ఇప్పుడు ఏ అధికారి పట్టించుకోకపోవడంతో అంతా మందే రాజ్యం అన్న విధంగా ఎర్ర ఇసుక మాఫియా తయారయ్యింది వీరికి ఎవరైనా బడా బాబుల సహకారం ఉందా అన్న విధంగా గ్రామ ప్రజలు గుసగుసలాడు తున్నారు.! సగిలేరు వాగులో నుండి ఇష్టారాజ్యంగా ఎర్ర ఇసుకను తరలి స్తున్న వారిపై ఇప్పటికైనా ఏ అధికారి అయినా పట్టించుకుంటారా లేదా మాకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తారా వేచి చూడాల్సిందే! లేదా ఇందులో కొంతమంది రెవెన్యూ అధికారుల పాత్ర కూడా ఉందని కె వి పి ఎస్ జిల్లా కమిటీ సభ్యుడు ప్రవీణ్ కుమార్ ఆరోపించారు

# ఎంపీ మిథున్ రెడ్డి మళ్లీ గెలిచే అవకాశాలు ఉన్నాయి..!



పీలేరు, మేజర్‌న్యూస్ : రాజంపేట సెగ్మెంట్ లో ఎంపీ మిథున్ రెడ్డి వైసీపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మళ్ళీ మూడవసారి గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి ఆయన 2014లో రాజకీయ ప్రవేశం చేశారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు ఇతనిపై పోటీ చేసిన టిడిపి అభ్యర్థి పురందేశ్వరి ఓటమి పొందారు. 2019లో జరిగిన ఎన్నికలలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి 28 56 76 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఇందులో 35 77 5 ఓట్లు క్రాస్ ఓటింగ్ గా మిథున్ రెడ్డికి వేశారు. ఇతనిపై పోటీ చేసిన టిడిపి అభ్యర్థి డి కె సత్యప్రభ ఓటమి పొందారు గత పది సంవత్సరాలుగా రాజంపేట సెగ్మెంట్ లోని రాజంపేట రైల్వే కోడూరు రాయచోటి పీలేరు మదనపల్లి తంబళ్లపల్లి పుంగనూరు నియోజకవర్గాలలోని శాసనసభ్యులతో కలిసి అభివృద్ధి చేశారు రెండు పర్యాయాలు టిడిపి అభ్యర్థులే ఓటమి పొందారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా దారిద్రరేఖకు దిగువుగా ఉన్న వారందరూ లబ్ధి పొందారు. ప్రస్తుతం జరిగిన శాసనసభ ఎన్నికలలో 6 మంది పాతవారి ఉండగా మదనపల్లికి మాత్రం నిషా ర్ అహమ్మద్ ను పోటీలో దింపారు. రెండు నెలలకు మునుపు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది ఈ ప్రక్రియలో భాగంగా వైసీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పోటీ చేశారు. ఉమ్మడి అభ్యర్థి బిజెపి అభ్యర్థి గా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని బరిలో దింపారు ఇతను బహుముఖ ప్రజ్ఞాశాలి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో కీలకపాత్ర పోషించారు. అనేక సందర్భాలలో ఆయనకు కిరణ్ కుమార్ రెడ్డి సూచనలు సలహాలు ఇచ్చారు. తెలంగాణ ఏర్పాటు సమయంలో శ్రీమతి సోనియా గాంధీ కు సలహా ఇచ్చారు. రాష్ట్రాన్ని విభజిస్తే వచ్చే పరిణామాలను గురించి వివరించారు అయితే కిరణ్ కుమార్ రెడ్డి మాటలను ఆమె పెడచెవిన పెట్టింది. రాజంపేట సెగ్మెంట్లోని అన్ని నియోజకవర్గాలలో ఇతనికి సన్నిహితులు ఉన్నారు ఒక దశలో రాజంపేట ఎంపీ టిడిపి అభ్యర్థిగా సుగవాసి బాలసుబ్రమణ్యం ను టిడిపి ఎంపిక చేసింది. అతను అభ్యర్థిగా మిథున్ రెడ్డికి కొంత ఇబ్బంది వచ్చేది. అన్ని నియోజకవర్గాలలో బీసీ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. బాలసుబ్రమణ్యం ఉమ్మడి కడప జిల్లాలో అందరికీ తెలిసిన వ్యక్తి ఉన్న పలాన కిరణ్ కుమార్ రెడ్డిని బిజెపి బిజెపి అభ్యర్థిగా ప్రకటించడంతో ఆ పార్టీ వ్యతిరేకంగా ఉన్న మైనారిటీలు కమలం గుర్తుకు ఓటు వేయడానికి సందేహించారు మైనారిటీల ఓట్లు చీలకుండా ఉండటానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 9 సంక్షేమ పథకాలను సూపర్ సిక్స్ కాకుండా ప్రకటించారు. బిజెపికు కులం మతం లేదని మైనారిటీలకు ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేయబోమని అనేక సందర్భాలలో బిజెపి నాయకులతోపాటు జనసేన టిడిపి ప్రకటించారు. ఈ నియోజకవర్గాలలో వైసీపీకు చెందిన మైనారిటీ ఓట్లు యథావిదంగా పడ్డాయి టిడిపిలోని మైనారిటీలు దాదాపు 5శాతం క్రా ఓటింగ్ చేసినట్లు రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈ ఏడు నియోజకవర్గాలలో సుమారు 30శాతం మైనారిటీలు ఉన్నారు ఎక్కువగా పుంగనూరు రాయచోటి మదనపల్లి పీలేరు నియోజకవర్గాలలో ఉండటంవల్ల మిథున్ రెడ్డి మళ్ళీ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పరిశీలకులు అంచనా వేశారు.

## వైవీయూ భవనాలను ఆర్కిటెక్చర్ యూనివర్సిటీకి ఇస్తే అడ్డుకుంటాం : పీడీఎస్‌యు




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయానికి చెందిన భవనాలను ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయాలు ఇస్తే అడ్డుకుంటామని పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న హెచ్చరించారు. సోమవారం ఆ యూనివర్సిటీ ఉపకులపతి చింతా సుధాకర్,రిజిస్ట్రార్ వెంకటసు బ్బయ్యల కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్కిటెక్చర్ రిజిస్ట్రార్ గా వున్నా ఈ.సి. సురేంద్రనాథ్ రెడ్డి ప్రస్తుత ప్రభుత్వం అండ ఉందని యోగివేమన విశ్వవిద్యాలయం అధికారుల పై ఒత్తిడి తీసుకు వచ్చి వైవియు ప్రధాన పరిపాలన భవనాన్ని, ఇతర భవనాలను లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నాడని, అయితే వైవియు అధికారులు మాత్రం జీ హుజూర్ అంటూ భవనాలను అప్పగించేందుకు కమిటిని నిస్సిగ్గుగా ఏర్పాటు చేసిందని ధ్వజమెత్తారు వైవియు పాలకమం డలిలో చర్చించ కుండా, ప్రభుత్వ అనుమతి లేకుండా కమిటీ ఎలా వేస్తారాని ప్రశ్నించారు. ఇవన్నీ కూడా యోగివేమన విశ్వవిద్యాలయంను విచ్చిన్నం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు ఆర్కి టెక్చర్ రిజిస్ట్రార్ ఈ సి సురేంద్రనాద్ రెడ్డి కూడా తమ ఆలోచనలను విరామించుకోవాలని లేని పక్షంలో అందరిని కూడా యోగివేమన విశ్వవిద్యాలయం ద్రోహులుగా ప్రకటించి ఉద్యమిస్తామని హెచ్చరించారు ఇందులో పిడియస్‌యు జిల్లా నాయకులు స్వరూప్ తేజ, నగర నాయకులు మనోజ్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

### ఆర్డీఓ వెంకటేశు




పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: గర్భంలో శిశు ఉండగా లింగ నిర్ధారణ చేసి బహిర్గతం చేయడం చట్టరీత్యా నేర మని ఆర్డీఓ వెంకటేశు పేర్కొన్నారు. దీనిని ప్రతి ఒక్కరికి తెలియజేసేలా అవ గాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఆర్డీఓ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ అడ్వైసర్ కమిటీ ప్రకారం గర్భం లోని శిశువు ఆడ అని తెలిసి బయటకు బహిర్గతం చేయడం చట్టరీత్యా నేరం అని ఆడ శిశువుకి జన్మనివ్వాలి, ఆడబిడ్డలను చదివించాలి తద్వారా ఆడబిడ్డల అభివృద్ధి సమాజం లోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆర్‌డిఓ అన్నారు. సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రో ప్రియేట్ ఆథారిటీ అడ్వైసర్ కమిటీ ద్వారా అన్ని విధాలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశం లో (లింగనిష్పత్తి) భ్రూణ హత్యల నివారణ కొరకు స్కానింగ్ కేంద్రాల పై పూర్తి స్థాయి నిఘా ఉంచాలని పేర్కొన్నారు. అలాగే కలాజాత బృందాల ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, గర్భస్రావం కొరకు వాడే మాత్రలను డాక్టర్ సిఫార్సు లేకుండా మందులు ఇచ్చే మందుల దుకాణం లను మరియు ఏజెన్సీల పై కఠిన చర్యలు చేపట్టాలని, అంగన్వాడి సిబ్బంది ని కూడా కార్యక్రమం లో భాగస్వామ్యం చేయాలన్నారు. భేటీ బచావో... భేటీ పడావో కార్యక్రమాలు చురుకుగా చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి ఖాజా మొయిద్దీన్, ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత, డాక్టర్ వైయస్ఆర్ సర్వజన ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ అనన్య, రేడియాలాజిస్ట్ డాక్టర్ షాలిని, నగరిగుట్ట, బాకరాపురం పట్టణ ప్రాథమిక వైద్యశాలల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంతి కుమార్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి హేమలత, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సీనియర్ డిఈఓ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో పోలప్ప విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశంలో మండలంలోని ప్రధాన సమస్యలు, తాగునీరు, పారిశుద్ధ్యం, వ్యవసాయం, నీటిపారుదల, హౌసింగ్, ఉపాధి హామీ, ఐకెపి, ఐసిడిఎస్ తో బాటు మండలంలోని సమస్యల పరిష్కారానికి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు కచ్చితంగా హాజరుకావాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.

## త్యాగమూర్తి అమ్మ రమాబాయి



పీలేరు, మేజర్‌న్యూస్ : ఈరోజు పీలేరు మండల మాలమహానాడు కార్యాలయంలో మండల అధ్యక్షులు గుండ్లూరు రవీంద్ర ఆధ్వర్యంలో ఆదర్శమూర్తి రమబాయి అంబేడ్కర్ గారి 89వ వర్ధంతిని మండల ఉపాధ్యక్షులు బద్దె భానుప్రకాష్ అధ్యక్షతన అమ్మ రమబాయి చిత్రపటానికి మాలమహానాడు సీనియర్ నాయకులు కె. గటప్ప,జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున,పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేడ్కర్ మనకు చదువు,గూడు, నీడ, స్వేచ్ఛగా బతికే జీవితం ఇచ్చారని అందరం చెప్పుకుంటాం ఇవన్నీ మనకు ఇచ్చిన అయన తన కుటుంబానికి ఏమిచ్చాడని ప్రశ్నించుకుంటే అయన భార్య రమబాయి పోరాటం కనిపిస్తుంది అనగారిణ వర్గాల కోసం అంబేడ్కర్ చేసిన ప్రతి పోరాటంలో చరిత్ర గుర్తించలేని రమాబాయి త్యాగాన్నిగుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది అంబేడ్కర్ కు సహచరిగా ఆమె త్యాగమే నేటి ఈ బడుగు, బలహీన వర్గాల బతుకులు తొమ్మిది ఏళ్ళ వయస్సులో అంబేడ్కర్ తో వివాహమైంది ఆమె పోరాటం సామాన్యమైనది కాదు అసామాన్యమైన త్యాగ ఫలం అంబేడ్కర్ ఈ దేశానికి స్త్రీలకు, అట్టడుగు వర్గాలకు చేసిన త్యాగం ఎన్నటికి ఎప్పటికి మరువలేనిదే కానీ చరిత్ర గుర్తించని మరుగున పడిన చరిత తల్లి రమాబాయిది ఆమె చేసిన త్యాగం పోరాటం ఎప్పటికి మరువలేనిది ఆమె త్యాగం విశ్వం ఉన్నంతవరకు చేరపలేని చరిత్ర ఈ దేశం బంగారు భవిత కోసం సగానికిపైగా ఉన్న మహిళలు తమ దిశను తల్లి రమాబాయి వైపు నుంచి చూసుకుంటే ఆ కుటుంబం సమాజానికి చిరుదివ్వాలుగా వెలుగుతుంది వారి ఆశయాలను సాధించడానికి వారు చూపిన మానసిక ధైర్యం అలవర్చుకొని అనగారిణ వర్గాల కోసం ముందు నడవడమే మనం వారికి ఇచ్చే ఘన నివాళులు అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాలమహానాడు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,మాలమహానాడు రాయలసీమ జిల్లాల సహాయ కార్యదర్శి నగరిమడుగు సుభాష్, భారతీయ అంబేడ్కర్ సేన జిల్లా కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, ముల్లంగి క్రిష్ణయ్య,చౌడప్ప, తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి ఆదాయానికి గండి


### అధికారులు ఆలయ నిర్వహకులు కుమ్మక్కు దుకాణాలకు పరిమిషన్ ఎక్కడ



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 20వ తేదీన ప్రారంభమై 30వ తేదీ వరకు కొనసాగుతున్నాయి. నారాపుర స్వామి తిరుణాల జమ్మలమడుగు పట్టణానికి, చుట్టు పక్కల గ్రామాల వారికి ఒక పెద్ద పండగ. బ్రహ్మోత్సవాలు అంటే దుకాణాలు ఎగ్జిబిషన్లు పిల్లల ఆనందానికి అవధులు లేవు. అయితే ఈ ఏడాది ఎన్నికల కోడ్ ఉండడంతో అధికారులు, ప్రభుత్వ స్థలాలలో మరియు రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు కానీ, ఎగ్జిబిషన్ కానీ ఏర్పాటు చేయవద్దని ఆదేశాలు జారీ చేశారు. అయితే అధికారుల ఆదేశాలను ఆలయ కమిటీ నిర్వాహకులు తుంగలో తొక్కినట్లు తెలుస్తోంది. లేదా ఆలయ నిర్వహకులు అధికారులు కుమ్మక్కై ఆలయం పక్కనే ప్రైవేట్ స్థలంలో ఓ వైసిపి నేతకు దుకాణాలు, ఎగ్జిబిషన్ వేసుకోమని పర్మిషన్ లేకుండానే అవకాశం ఇచ్చినట్లు సమాచారం తెలుస్తుంది. ఫైర్ స్టేషన్ పర్మిషన్ కానీ నగర పంచాయతీ పరిమిషన్ కానీ వీటికి లేనట్లు విశ్వసనీయ సమాచారం. అందుకు భారీగా ముడుపులు అందినట్లు కూడా కొంతమంది బాహాటకంగా చర్చించుకుంటున్నారు. ప్రజలు అయితే ఎలక్షన్ కోడ్ ఉన్నందువలన ఎలాంటి దుకాణాలు లేవని కానీ ఆలయం పక్కలోనే ఎలా వేస్తున్నారో తెలియడం లేదని ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఏదేమైనా టిటిడికి గత ఏడాది నారాపుర స్వామి తిరుణాల సందర్భంగా ఎగ్జిబిషన్ కు సంబంధించి 15 లక్షల రూపాయలు ఆదాయం వచ్చింది. అయితే ఈ ఏడాది టీటీడీ ఆదాయానికి ఆలయ కమిటీ నిర్వాహకులు, అధికారులు కుమ్మక్కై గండి కొట్టినట్లు సమాచారము.



# బ్రౌన్ గ్రంథాలయానికి 60 పుస్తకాలు బహూకరణ



కడప సిటి, మేజర్‌న్యూస్: అనంతపురం ప్రభుత్వ పురుషుల కళాశాల జంతుశాస్త్ర విభాగం అధ్యక్షులు జి. లక్ష్మీ నరసింహ ప్రసాద్, కడప ఎస్‌కె ఆర్‌అండ్‌ఎస్‌కెఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం బాషా, అనంతపురం ప్రభుత్వ పురుషుల కళాశాల ఇంగ్లీషు లెక్చరర్ ఎస్.ఇ.అహ్మద్, తంగేడుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆర్.మనోహర్ నాయక్‌లతో కలసి సోమవారం 60 పుస్తకాలను సి పి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలోని గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణరావు, సహాయ పరిశోధకులు డా॥ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రిలకు అందజేశారు. ఈ సందర్భంగా బ్రౌన్ కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ జి.లక్ష్మీ నరసింహ ప్రసాద్ బహూకరించిన అమూల్యమైన గ్రంథాల్లో సంస్కృత మహాభారతం (6 భాగాలు), నా కోరా రాతలు, భాగవత సప్తాహం, ముగ్గురు సుందరుల కథ (సుందరకాండ రహస్యాలు), శ్రీదేశిక ప్రబంధమ్, పునర్జన్మ ఉన్నట్టా, లేనట్టా?, వేదములు, కుట్ర, శ్రీ సద్గురు రచనా వైభవం, నా జీవన యానం, పరతత్త్వ పరిశోధన, పెన్నేటిపాట, దశావతారాలు, శ్రీవిష్ణుపాదాది కేశాంత స్తోత్రమ్ గ్రంథాలు న్నాయన్నారు. గ్రంథాలయానికి పుస్తకాలను బహూకరించిన జి.లక్ష్మీ నరసింహ ప్రసాద్‌ను యోగివేమన విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య అభినందించారు.

# పాఠశాలల వంట ఏజెన్సీలకు శిక్షణా పోటీలు



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం పాఠశాలల మధ్యాహ్న భోజన పథక వంట ఏజెన్సీలకు ఒక్కరోజు శిక్షణ మరియు వంట పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంఈఓ 1 వెంకట్రామిరెడ్డి, ఎంఈఓ 2 రమాదేవి ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్స్ రాయప్పరాజు, చిట్టిబాబులు భోజనం తయారీ విధానం, శుభ్రత, మెనూ పౌష్టికాహారం ఉపయోగాలు తదితర అంశాలపై వివరించారు. భోజన తయారీలో శుచి, శుభ్రత, నాణ్యత అంశంపై ట్రైనర్ షేక్ రిహానా తెలియ జేశారు. సమావేశం అనంతరం వంట పోటీలలో గెలిచిన వారికి బహుమతులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ సిబ్బంది టీచర్లు పాల్గొన్నారు.

# సీమ ప్రజలకు సేవలందించిన మొదటి కలెక్టర్ థామస్ మన్రో

## బిషప్ డాక్టర్ కె.సామ్యూల్ బాబు



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: జిల్లా ప్రజలకే కాకుండా రాయల సీమ ప్రాంతానికి సేవలందించిన గొప్ప వ్యక్తి మొదటి కలెక్టర్ థామస్ మన్రో అని వరల్డ్ పీస్ అంబాసిడర్ ఆఫ్ క్రైస్ట్,సర్ థామస్ మన్రో సేవా సమితి చైర్మన్ బిషప్ డాక్టర్ కె సామ్యూల్ బాబు అన్నారు సోమవారం స్థానిక ఆర్ కే నగర్ లోని షాలోమ్ ప్రార్థనా మందిరం ఆవరణలో మన్రో జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బిషప్ శామ్యూల్ బాబు మాట్లాడుతూ 1800 నుంచి 1807 వరకు థామస్ మన్రో కడప జిల్లా మొదటి కలెక్టర్ గా పని చేసి జిల్లా ప్రజలకు అత్యున్నత సేవలందించిన మహనీ యుడని కొనియాడారు కారు చీకట్లో వెలుగు రేఖల వలే ఆంగ్లేయులు భారత దేశాన్ని ,ప్రజలను ఎంతో ప్రేమించారని చెప్పారు దేశ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించిన గొప్ప వ్యక్తులని చెప్పారు ప్రధానంగా తెల్ల దొరలలో తెలుగు ప్రజలు మరువురాని అగ్రగణ్యుడు సర్ థామస్ మన్రో అని చెప్పారు పేదల ప్రజలను దోచుకుంటున్న పాలెగాళ్లను అణచి వేసి భూమి శిస్తును రద్దు చేసి పేదలకు భూమి పై హక్కు కల్పించిన మహెూన్నతుడు మన్రో అన్నారు 1817 నుంచి 1827 వరకు మద్రాసు ప్రెసిడెన్సీ గౌవర్నర్‌గా పని చేసిన సమయంలో రైత్వారీ విధానం ప్రవేశ పెట్టి రైతులకు గొప్ప మేలు చేశారని అన్నారు. మన్రో సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమం లో రెవ పాస్టర్ స్పర్జన్, రత్న కుమారి చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ

## అన్నమయ్య డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్

రాయచోటి, మేజర్‌న్యూస్: భారతదేశానికి మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ అని భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి నెహ్రూ ఎంతో కృషి చేశారని అన్నమయ్య డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ అన్నారు. 60 వ వర్ధంతి సందర్భంగా సోమవారం డిసిసి కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లోని ముఖ్యమైన నాయకులలో జవహర్ లాల్ నెహ్రూ ఒకరని, భారతదేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ప్రధాన నాయకులలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఒకరని ఆయన అన్నారు.నెహ్రూ భారతదేశంలో మొదటి సార్వత్రిక ఎన్నికలలో పోరాడి విజయం సాధించారు, ఆ తర్వాత రెండవ మరియు మూడవసారి ప్రధానమంత్రిగా గెలిచారు, 27 మే 1964న ఆయన మరణించే వరకు కార్యాలయంలో పనిచేశారని చెప్పేవారు.

# మైనింగ్ అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు

మొదటిపేజీ తరువాయి

అధికార పార్టీ నాయకుల అండదండలతో కొండలను చెరువులను గుల్ల చేస్తున్నారు. ప్రస్తుతం అధికారులు ఎన్నికల కార్యక్రమాలతో బిజీగా ఉండడంతో ఎన్నికల ఫలితాల లోపల తమ కార్యకలాపాలను ముగించుకునే విధంగాతవ్వకాలను ముమ్మరం చేసి పగలు రాత్రి తేడా లేకుండా తరలించారు. అక్రమ లేఔట్లకు కొండ ప్రాంతం నుంచి గ్రావెల్‌ను, ఆంజనేయ కొట్టాల చెరువు నుంచి మట్టిని పొక్లెయిన్లతో తవ్వకాలకు పాల్పడి పదుల సంఖ్యలో ట్రాక్టర్లు టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. ఈ తవ్వకాలకు రెవెన్యూ, గనులశాఖలతో పాటు ఇరిగేషన్ అధికారులు కూడ సహకరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల అండతోనే మైనింగ్ మాఫియా కు తెరలేపారని మండిపడుతున్నారు. ఆంజనేయ కొట్టాల చెరువులో గుంతలు ఎక్కువ లోతు తీసి మట్టిని తరలిస్తున్నారని చెరువు అంతా గుంతల మయం అయిందని కేసీ కెనాల్ నుంచి వచ్చే నీరును ఆయకట్టుకు అందించేందుకు ఆంజనేయ కొట్టాల చెరువులో స్టోరేజ్ చేస్తారని అయితే ఈ మట్టి తరలింపు వల్ల నీరు లీకేజీ కావడంతో పాటు గుంతలలో నీరు ఉండిపోయి ఆయకట్టుకు ఉపయోగం లేకుండా పోతుందని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి చెరువు వద్ద



కొంతమంది ఇరిగేషన్ అధికారులు మట్టి టాక్టర్లను అదుపులోకి తీసుకొని వదిలేసినట్లు స్థానికులు విమర్శిస్తున్నారు.మట్టి, గ్రావెల్ అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అందుకు సహకరిస్తున్న అధికారులపై విచారణ నిర్వహించి తవ్వకాలకు పాల్పడిన వారిపై, తెర వెనుక ఉండి అక్రమరవాణా కు సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం.ఓబులేసు యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సిద్దిక్‌లు జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి ఇష్టారాజ్యంగా ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థల యాజమాన్యం అక్రమంగా అడ్మిషన్ నిర్వహిస్తున్నారని తెలిపారు. కడప నగరంలోని కార్పొరేట్ నారాయణ విద్యాసంస్థకు గుర్తింపు రాక ముందే అడ్మిషన్లు చేశారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రొద్దుటూరు పేస్ విద్యాసంస్థ యాజమాన్యం ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ఫుల్ అయ్యాయని బోర్డు పెట్టేసారు అని గుర్తు చేశారు. అడ్మిషన్ ఫీజు 3500 నుండి 6000 వరకు వసూలు చేస్తున్నారన్నారు ఎల్.కే.జి విద్యార్థికి 26 వేల రూపాయలు ఫీజు వసూలు చేస్తున్నారన్నారు తమ పాఠశాలలోనే బుక్స్, యూనిఫామ్, షూస్, టై, బెల్టు ఇతర అన్ని రకాల మెటీరియల్ తీసుకోవాలని నిబంధన పెట్టారన్నారు విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం ఉచిత నిర్బంధ విద్య అందించాలని నిబంధన ఉన్న జిల్లాలో ఏ ఒక్క పాఠశాలలో కూడా అమలు జరగడం లేదన్నారు ఫీజు నియంత్రణలో చట్టం ప్రతి పాఠశాలలో అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ అంశాలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి విద్యాసంస్థలపై తనిఖీలు నిర్వహించాలని కోరారు.

# జెవివి సహకారంతో సమ్మర్ క్యాంప్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని గ్రంథాలయంలో గత రెండు వారాలుగా జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం ఆనందోత్సాహాలతో నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు దాదా పీర్, గ్రంథాలయ అధికారి ఆఫ్రిది తెలిపారు. దాదాపీర్ ప్రత్యేక చొరవ తీసుకుని పలు వీధులు తిరిగి గ్రంథాలయంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపుకు విద్యార్థులను పంపవలసినదిగా తల్లిదండ్రులను, విద్యార్థులను కోరారు. దాని ఫలితంగా గ్రంథాలయంలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. సోమవారం సీనియర్ సిటిజన్ ప్రసాదరెడ్డి మిమిక్రీ, పేపర్ క్రాఫ్ట్ తో విద్యార్థులను అలరించారు. పేపర్లతో పడవలు, కిరీటం,వివిధ రకాల వస్తువులు ఎలా తయారు చేయాలో విద్యార్థులకు చేసి చూపించారు. జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్ శతక పద్యాలను బోధించారు. ప్రతి విద్యార్థి సమ్మర్ క్యాంపు ముగిసేలోగా కనీసం 10 శతక పద్యాలు నేర్చుకోవాలని దాదాపీర్ సూచించారు. గణిత ఉపాధ్యాయులు పీర్ భాష విద్యార్థులచే గణితంలో చతుర్విధ ప్రక్రియలను చేపించారు. చెస్, క్యారం వంటి ఆటలను ఆడిస్తూ సమ్మర్ క్యాంపును ఉత్సాహంగా ఉల్లాసంగా ముందుకు సాగుతున్నట్లు లైబ్రేరియన్‌ఆఫ్రిది తెలిపారు. పలువురు తల్లిదండ్రులు సైతం గ్రంథాలయాన్ని సందర్శించి తమ బిడ్డలను గ్రంథాలయానికి పంపుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు సుబ్బమ్మ అన్వర్ భాష విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

### గోవింద నామస్మరణతో మారుమ్రోగిన జమ్మలమడుగు
### వేలాది మంది భక్తుల నడుమ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు పట్టణంలోని శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వెంకటేశ్వర స్వామి రథోత్సవము వేలాదిమంది భక్తుల గోవింద నామస్మరణతో కన్నుల పండువగా జరిగింది. ఉదయం పట్టణంలోని నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అర్చకులు, పురోహితులు స్వామివారి రథానికి ప్రత్యేక హెూమం, పూజ నిర్వహించి రథోత్సవం ప్రారంభించారు. అక్కడ నుంచి ఈ రథోత్సవం తేరు రోడ్డు మీదుగా తాడిపత్రి రోడ్డుకు చేరుకుంది. తాడిపత్రి రోడ్డులో పెద్దపసుపుల మోటు, సంజామల మోటు మీదుగా పాత బస్టాండ్ లోని మహాత్మా గాంధీ కూడలికి చేరుకుంది. ఈ రథోత్సవంలో కుల మతాలకతీతంగా యువకులు, చిన్నారులు, పెద్దలు అందరూ కలిసి స్వామివారి రథాన్ని లాగుతూ గోవింద నామ స్మరణ చేస్తూ ఎంతో భక్తిశ్రద్ధలతో కొనసాగించారు. దారి వెంట భక్తులు స్వామి వెంకటేశ్వర స్వామి వ్రతానికి టెంకాయలు సమర్పిస్తూ పూజలు నిర్వహించారు. పాత బస్టాండ్ నుంచి పూల అంగళ్ళ బజారు మీదుగా కూరగాయల మార్కెట్, బంగారు అంగళ్ళ బజారు మీదుగా ఆంజనేయ స్వామి దేవాలయం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా అర్చ కులు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన విరామం తరు వాత తిరిగి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నుంచి మెయిన్ బజార్, అంబా భవాని దేవాలయం మీదుగా పల గాడి సెంటర్ మీదుగా తిరిగి నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్దకు సాయంకాలనికి స్వామివారి రథోత్సవం చేరుకుంటుందని తెలిపారు. ఇదిలా ఉండగా బ్రహ్మోత్సవాల్లో నారపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వేలాది సంఖ్యలో మహిళలు, చిన్నారులు, భక్తులు వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహి స్తూ స్వామివారి కృపకు పాత్రులయ్యారు. మే 5వ తేదీ సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ రోజున జరిగిన సంఘటన కారణంగా పట్టణంలో 144 సెక్షన్ ఉన్నందున భక్తులకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వందలాది మంది పోలీసులు, ప్రత్యేక బలగాలు డేగ కన్నుతో పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి తోపులాట జరగకుండా రథోత్స వం వెంబడి ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తూ రథోత్సవాన్ని శాం తియుతంగా నిర్వహించారు. రథోత్సవానికి ముందుగా కళాకారులు మహిళలు, చిన్నారులు చెక్కభజన చేస్తూ వివి ధ రకాల నాట్యం నృత్యాలు చేస్తూ భక్తులను అలరించారు.

# పండిత్ నెహ్రూ గొప్ప దార్శనికుడు

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: భారత రత్న, తొలిప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గొప్ప దార్శనికుడని కాంగ్రెస్ కమిటీ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన నెహ్రూ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ నెహ్రూ ఆగర్భ శ్రీమంతుడుగా పుట్టినప్పటికీ దేశ స్వాతంత్ర్యం కోసం జైళ్లలో దుర్భర జీవితాన్ని గడిపిన దేశభక్తుడన్నారు. పంచవర్ష ప్రణాళిక ప్రాణదాత, పంచశీల ప్రభోధకుడు, అలీనోద్యమ పితామహుడు నెహ్రూ అని కొనియాడారు. సాగునీటి ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలని అభివర్ణించిన దార్శనికుడన్నారు. నెహ్రూ ప్రతిష్టను తగ్గించాలని బిజెపి ప్రయత్నం శోచనీయమన్నారు. ఆకాశం మీద ఉమ్మి వేస్తే తిరిగి తమ ముఖం మీదనే పడుతుందన్న వాస్తవాన్ని బిజెపి నాయకులు గ్రహించాలని తులసిరెడ్డి సూచించారు.

**కందుకూరి వీరేశలింగం..**

కందుకూరి గొప్ప సంఘసంస్కర్త, స్త్రీ జనోద్ధారకుడు, తెలుగు భాషోద్ధారకుడని తులసిరెడ్డి కొనియాడారు. కందుకూరి వీరేశలింగం 105వ వర్ధంతిని ఆయన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, నాగరాజు, శివ, రాజు, బద్రినాథ్, బాషా, మదార్, వేమయ్య, ఖాసీం, రాజా తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# కుందూ జలాలతో స్వామి అమ్మవార్లకు అభిషేకం

## చక్రస్నానంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు





రాజుపాళెం, మేజర్‌న్యూస్: వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి బ్రహ్మోత్సవాలు వసంతోత్సవం, చక్రస్నానంతో ముగిశాయి.సోమవారం ఎంతో వేడుకగా హంస వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సంజీవరాయ స్వామి గ్రామోత్సవం నిర్వహించారు. ముందుగా ఒకరిపై ఒకరు వసంతాలు చల్లుకుంటూ వసంతోత్సవం కార్యక్రమం వైభవంగా సాగింది. దేవస్థానం అర్చకులు భక్తులపై వసంతాలు చల్లారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. అనంతరం హంస వాహనంపై సతి సమేతంగా స్వామి వారు సమీపంలోని కుందూ నది వద్దకు చక్రస్నానికి బయలుదేరారు చత్రం, కాయ కోల,దివిటీలు పట్టుకొని దేవస్థానం పరివారం వెంటరాగామేళ తాళాలు భజన సంకీర్తనల మధ్య ఊరేగింపుగా ఈ కార్యక్రమం జరిగింది. అక్కడ స్వామి అమ్మవార్లను కుందూజలాలతో అభిషేకించారు.స్వామివారి సుదర్శన చక్రాన్ని నదిజలాలతో ముంచిఆ నీటిని అర్చకులు భక్తులపై చల్లారు.ఆ పవిత్ర జలాలను తలపై చల్లుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు సుఖసంతోషాలతో ఉంటారని భక్తుల నమ్మకం. అక్కడే నదిలో భక్తులు స్నానం ఆచరించారు. బ్రహ్మోత్సవాల ప్రారంభంలో అంకురార్పణ రోజు నవధాన్యాలను ప్రత్యేక మట్టిపాత్రలో చల్లారు బ్రహ్మోత్సవాలు ముగింపు రోజు అందులో చల్లిన మినుము,ఉలువలు,పెసర్ల మొక్కలు ఏపుగా పెరిగాయి. రైతులు ఈ పంటల వల్ల మంచి దిగుబడులు సాధిస్తారని తెలుస్తుంది. పాడి పంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని లోక క్షేమం ప్రజలు ఆయురారోగ్యాలతో బాగా జీవించాలని అర్చకులు ఆకాంక్షించారు స్వామి వారి ప్రసాదంగా. నవధాన్య మొక్కలను భక్తులకు పంచి పెట్టారు.గత తొమ్మిది రోజులపాటు రోజుకొక వాహన సేవలో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారి సేవలో భక్తులు తరించారు సాయంత్రం ధ్వజఅవరోహణం కార్యక్రమం నిర్వహించారు బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బుక్క సముద్రం జగదీశ్వరరెడ్డి ఆయన సతీమణి ఎంపిటిసి సభ్యురాలు ప్రవల్లిక ఈవో బి.వి నరసయ్య జెడ్పిటిసి సభ్యురాలు జీరెడ్డి అంజని కుమారి, గోపాయపల్లె సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్లు జీరెడ్డి పట్టాభి సీతారామిరెడ్డి,జనార్దన్ రెడ్డి చలపతి రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



కమలాపురం, మేజర్‌న్యూస్ : యర్రగుంట్ల లోని కడప రోడులో ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొన్న సంఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు ఎర్రగుంట్ల రాణివనంకు చెందిన దిల్షానా (50)గా గుర్తించారు. ద్విచక్ర వాహనంలో వెళుతుంటే వెనుక వైపు నుంచి లారీ ఢీకొన్నట్లు తెల్పిన మృతురాలి కుమారుడు ఫరూక్ పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# చిట్వేలలో ఘోర రోడ్డు ప్రమాదం

## స్కూటర్ కారు ఢీ : ఇద్దరు మృతి



చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అంబేద్కర్ సర్కిల్ దగ్గర స్కూటర్ కారు ఢీకొనడం వల్ల స్కూటర్లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. వారిలో ఒకరు కోడూరు మండలం అనంతరాజుపేటకు చెందిన వారు కాక మరొకరు పెనగలూరు మండలం కట్టా వారి పల్లెకు చెందినవారు ఇటీవల చిట్వేలి మండలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి రోడ్డు ప్రమాదంలో ఒకరికి విషమంగా ఉన్నట్లు విశ్వసనీయ సమా చారం వెంటనే వారిని 108 వాహనంలో చిట్వే లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ ఫస్ట్ ఎయిడ్ ట్రీట్మెంట్ చేసి పరిస్థితి విషమంగా ఉండడంతో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.